

## ఎల్లారెడ్డి ఇన్‌చార్జి ఆర్డీఓగా కిరణ్మయి

**ఎల్లారెడ్డి, మే 31,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి ఇంచార్జి ఆర్డీఓగా బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ఐఏఎస్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. 2023 ఆగస్ట్ 21న ఎల్లారెడ్డి ఆర్డీఓగా మన్నె ప్రభాకర్ విధుల్లో చేరి శనివారం పదవీవిరమణ పొందారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంచార్జి ఆర్డీఓగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కిరణ్మయి ఐఏఎస్ మాట్లాడుతూ.... డివిజన్ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టానికి లోబడి విధులు నిర్వహిస్తానని, ప్రజలకు ఏమైనా రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని తన పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆర్డీఓ కార్యాలయం ఎఓ భుజంగరావు, డీటి మానస, బిక్షపతి, ఇమ్రాన్, గురు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 1 జూన్, 2025 www.prajajyothinews.com పేజీలు 4




## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 31:** కామారెడ్డి భారతదేశంలో ఉన్న రైతులకు పలు 14 రకాల పంటలకు. మద్దతు ధర పెంచినందుకు గాను. కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారతీయ కిసాన్. బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కిసాన్ మోర్చా సభ్యులు మాట్లాడుతూ. అన్ని రకాల పంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మద్దతు ధర పెంచినందుకు ప్రకటించినందుకు. వర్షం వ్యక్త చేస్తున్నామని. జై కిసాన్. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని. తెలియజేశారు ఇందులో భాగంగా భారతీయ కిసాన్ మోర్చా సభ్యులు. మరి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా భూభారతి

### కలెక్టర్ ఆశిష్ సాగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 31.

ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని చట్ట ప్రకారంగా, పారదర్శకంగా, సానుకూలంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు తో భూ భారతి చట్టం ప్రకారంగా భూ సమస్యలు పరిష్కరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద మన జిల్లాలోని లింగంపేట్ మండలంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. వచ్చే జూన్ 3 నుండి 20 వ తేదీ వరకు అన్ని మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి సదస్సుల నిర్వహణపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఒకరోజు ముందుగానే దరఖాస్తు ఫారాలను గ్రామాల్లో పంపిణీ చేయాలని తెలిపారు. సానుకూల పద్ధతిలో దరఖాస్తులను పరిశీలించాలని, క్షేత్ర పర్యటనలు చేయాలని అన్నారు. అంతకు ముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగాలు ఊస్టింగ్

## సివిల్ సప్లై లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

2వ పేజీలో

# 'చెత్త' శుద్ధి ఏది?

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే:31** కామారెడ్డి భిక్కనూరు మండల కేంద్రంలో మురికి కాలువల అపరిశుభ్రత పైన వాట్సాప్ గ్రూప్ వేదికగా పట్టణ యువత ప్రశ్నిస్తుంది. గత రెండు రోజులుగా వాట్సప్ గ్రూప్ వేదికగా భిక్కనూరు మండల కేంద్రంలోని పలు కాలనీలలో పేరుకుపోయిన చెత్తని ఫోటోలు తీస్తూ వీడియోలు తీస్తూ గ్రూప్లో షేర్ చేస్తూ అందరికీ తెలిసే విధంగా పలువురు యువకులు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఆ ఫోటోలను వీడియోలను గమనించినట్లయితే దాదాపు ఎన్నో రోజుల నుంచి ఆ మురికి కాలువలను శుభ్రం చేయడం మర్చిపోయారు. ఆ స్థలాలో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో దరిదాపులలో ఉన్న కాలనీవాసులు ఆ మురికివాసనను భరించలేక వాట్సాప్ గ్రూప్ వేదికగా ఫోటోలను వీడియోలను షేర్ చేస్తున్నారు. రానున్నది వర్షాకాలం గనుక త్వరితగతిన ఆ చెత్తను శుభ్రం చేయాలని లేనియెడల పలు రోగాల పాలవుతామని ఇట్టి విషయంలో గ్రామపంచాయతీ అధికారులు తొందరగా స్పందించి పలు చర్యలు తీసుకోవాలని విన్నవించారు.





## నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

### దుకాణాలను సీజ్ చేస్తాం .. ఏఓ లావణ్య

**భీమ్ గల్ మే 31ప్రజాజ్యోతి** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి దుకాణాలను సీజ్ చేస్తామని భీమ్ గల్ వ్యవసాయ అధికారి లావణ్య స్థానిక ఎస్సై జి.మహేష్ హెచ్చరించారు. శనివారం భీమ్ గల్ పట్టణం లోని పలు ఎరువులు.విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనికి చేశారు.ఈ సందర్భంగా దుకాణాలలో విత్తనాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. విత్తనాలకు సంబంధించిన స్టాక్ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేసి దుకాణాలు సిజ్ చేస్తామని హెచ్చరించారు. విక్రయాలకు సంబంధించిన బిల్లులు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలని తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారితో సంతకం చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లో లూస్ సీడ్ అమ్మరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్ రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని అన్ని లైసెన్సులను కనబడే విధంగా డిస్ప్లే చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీరితో పాటు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.



## పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ

**ప్రజా జోతి బీర్కూర్ మే31.**బీర్కూరు మండలంలో గల ప్రాథమిక ఆసుపత్రిలో శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బందులు, ఆశా కార్యకర్తలు, ర్యాలీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. పొగాకు వాడటం వల్ల కలిగే వ్యాధులు, అనారోగ్యం నుంచి చెప్పడం జరిగింది.




## షబ్బీర్ అలీకి సన్మానం

రామారెడ్డి మే 31(ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్గే, సోనియా గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ మెంబర్గా రాష్ట్ర బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ అలీ షబ్బీర్ ని నియమించినందుకు రామారెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి సంతోషం వ్యక్తం చేసి సన్మానం చేయడం జరిగింది. ఇందులో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి ఫోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు అంబాయి ప్రసాద్, వడ్ల లక్ష్మరాజ్యం, బిట్ల నర్సింగ్ రావు, బొంపల్లి రాజేందర్, మోచే శివరాం, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై లో ఔట్‌సోర్సింగ్

# ఉద్యోగుల తొలగింపు


MOST URGENT

GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (GENERAL.L&C) DEPARTMENT

4. This may be treated to as on "TOP PRIORITY".

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Special Chief Secretaries, Principal Secretaries, Secretaries,
Special Secretaries of the Secretariat Departments concerned.
The Heads of Departments concerned (through their concerned Departments.)
Copy to:
The P.S. to Chief Secretary to Government.
The P.S. to Principal Secretary to Chief Minister.
The P.S. to Secretary to Government (Pol.), GAD.
SF/SC.

//FORWARDED::BY ORDER//

ఇందులో పలువురు ఇన్ఫోర్స్మెంట్, క్వాలిటీ కంట్రోల్ ఇతర విభాగాలలో పనిచేయడంతో సరియైన నాణ్యత లను, ప్రభుత్వ నియమ నిబంధనలతో కూడినటువంటి సరియైన సక్రమమైన విధంగా పని జరగడంలేదని సివిల్ సప్లై శాఖలు పనిచేసే పలువురు ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వారిని పూర్తిగా తొలగించి నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని, దానితో ఆయనను నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలిగించడంతోపాటు యువకులుగా ఉండడం వలన ఇటువంటి పనిలో ఎటువంటి అలసత్వం జరగకుండా చక చక జరిగే అవకాశాలు ఉంటాయని నిరుద్యోగులు కోరుతున్నారు. ఈ విషయం పైన పలువురు ఉన్నతాధికారులు రిటైర్డ్ ఉద్యోగుల నుండి చేతివాటం పొందటంతోనే, రిటైర్డ్ ఉద్యోగులను ఉపయోగించు కుంట్టున్నారు అని నిరుద్యోగులు, అదే శాఖలో పని చేస్తున్నావారు ఆరోపణ చేస్తున్నారు. అయినను ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను లెక్కలోకి తీసుకొని రిటైర్డ్ ఉద్యోగస్తులకు సహకరిస్తున్న పలువురు ఉద్యోగస్తులు తొలగించి నూతన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.

**(నిజామాబాద్ బ్యూరో – ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై శాఖలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకున్న కొందరు రిటైర్డ్ ఉద్యోగస్తులను తొలగించడం జరుగిందని మార్చి 25న ఉత్తర్వులు జారీ చేసింది ఈ ఉత్తర్వులు ప్రకారం మార్చి 31 వరకు ప్రస్తుతం ఉన్న రిటైర్డ్ ఉద్యోగస్తులు అవుట్సోర్సింగ్ పద్ధతులు విధులను నిర్వర్తించాలని ఏప్రిల్ 1 నుండి విధులలోకి రావద్దని విసి, మేనేజింగ్ డైరెక్టర్ డి ఎస్ చౌహాన్ ఆదేశాలు జారీ చేశారు. అయినను టాస్క్ ఫోర్స్, ఎన్ఫోర్స్ మెంట్, క్వాలిటీ కంట్రోల్ విభాగాలలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఔట్సోర్సింగ్ పద్ధతిన 80 మంది వరకు విధులు మంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన, ఏమాత్రం పట్టనట్టుగా రిటైర్డ్ ఉద్యోగస్తులు విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారుల మాటలు పేడచేవునపెట్టి విధులకు హాజరవుతున్నారని పలువురు నిరుద్యోగులు, అదేవిధంగా సివిల్ సప్లై శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తొలగించాలని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం విధి లు సక్రమంగా నిర్వర్తించడం వయస్సు మీదపడిన తరువాత ఇబ్బందికరంగా అవుతుందనే ఉద్దేశంతో ఉద్యోగస్తులకు పదవి విరమణ ఏర్పాటు చేయడం జరిగిందని, అయినను పదవి విరమణ పొందిన తర్వాత, ఏ ఉద్యోగస్తులైన మళ్లీ అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగం చేయడం నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లేకుండా పోతుందని, వారి వయస్సు మిదపడుతున్నా సందర్భంలో వారు వీధులను ఎంత మేరకు పనులలో నిమగ్నమై ఉంటారని నిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేస్తుంది, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను లేక్కచేయకుండా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉండాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులు విధుల నుండి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను తొలగించి, నిరుద్యోగ యువకులకు అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతగా బిబిపేట్ జట్టు

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 31** గత 15 రోజులుగా బీబీపేట మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా దీనికి 36 టీములు హాజరయ్యాయి దీనిలో ఫైనల్ కీ బస్వాపూర్ వర్సెస్ బిబిపేట టీంలు రావడం జరిగింది మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న బీబీపేట జట్టు 12 ఓవర్లకు 90 చేయడం జరిగింది బయటికి దిగిన బస్వాపూర్ జట్టు 12వ ఓవర్లకి 82 చేసి 8 వికెట్లు నష్టపోవడం జరిగింది బిబిపేట జట్టు విజయం సాధించింది ఉత్తమ ప్రతిభ కనబరిచిన బట్టుపల్లి రంజిత్ గౌడ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ఎంపిక అవ్వడం జరిగింది, మొత్తం టోర్నమెంట్ సిరీస్ గా సదాల స్వామి ఎంపిక చేయడం జరిగింది , ముఖ్య అతిథిగా విచ్చేసిన బిబిపేట ఎస్సై ప్రభాకర్ విచ్చేసి బహుమతులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో బాబా,ఖాజా, రవీందర్ శంకర్,హరీష్,రాము తదితరులు పాల్గొన్నారు.




## మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 31.** బాన్సువాడ డివిజన్ పరిధిలో మండలాల మున్నూరు కాపు విద్యార్థులు 2024 – 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈరోజు మున్నూరు కాపు సంఘంలో కాసుల రోహిత్ అధ్యక్షతన 100 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల రాజు మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించడం గర్వకారణం అని ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువుల కొరకు నా వంతు కృషి చేస్తా నని కాలేజీలలో ఫీజు రాయితీ కొరకు ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వెనుకబడిన విద్యార్థులకు అన్ని విధాల సాయం చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టి గాడి అంజయ్య కోశాధికారి ఆంజనేయులు, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ , డాక్టర్ తోట కిరణ్ ,ప్రదీప్ పటేల్ ,మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొట్టంల గంగాధర్ ,బిట్ల సురేందర్ ,గుడాల నగేష్ మంద ప్రవీణ్,వివిధ మండలాల అధ్యక్షా కార్యదర్శులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ యువజన అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 31:**కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తోల్ల గంగారం గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బిక్నూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దుబాసి భాను ప్రకాష్. ఈ సందర్భంగా దుబాసి భాను ప్రకాష్ బిక్నూర్ గ్రామ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘానికి గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా గ్రామ కమిటీతో కలిసి మర్యాదపూర్వకంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తల గంగారం ని కలవడం జరిగింది ఇదే సందర్భంలో జిల్లా అధ్యక్షులు గంగారం బిక్నూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందిస్తూ అధ్యక్షుడిగా ఎన్నికైన దుబాసి భాను ప్రకాష్, మరియు కార్యవర్గ సభ్యులు గోసు రమేష్, భూపాల్, మహేష్ లను కి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగారం మాట్లాడుతూ గ్రామాన్ని, గ్రామంలో ఉన్న యువతను పూలే,అంబేద్కర్ భావజాలంతో ముందుకు తీసుకు వెళ్లాలని సమన్వయంతో, సామరస్యంతో కలిసి మెలిసి సంఘాన్ని ముందుకు తీసుకుపోవాలని సూచించడం జరిగింది. మీకు ఎప్పుడు ఏది అవసరం వచ్చినా నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మరియు భీమ్మ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాసి నరేందర్ గారు, భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు దుబాసి స్వామి పాల్గొన్నారు



## మానవతా దృక్పథంతో వేగంగా స్పందించిన పోలీసులు

మహిళను కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగి

**రాజంపేట మే 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఆరేపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ఒక సంఘటనలో, కుటుంబ సమస్యల కారణంగా మానసిక స్థిరత్వం కోల్పోయిన నామ పారిజాతం అనే మహిళను స్థానిక పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో రక్షించి, ఆమె కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. నామ పారిజాతం, నల్గొండ జిల్లా చిట్యాల నుంచి యాదృచ్ఛికంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆరేపల్లికి చేరుకుంది. ఆమె అనుమానాస్పదంగా గ్రామంలో తిరుగుతుండగా, స్థానికుడైన రాజు అనే వ్యక్తి 100 నెంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు.



వెంటనే స్పందించిన పోలీస్ బృందం, హెడ్ కానిస్టేబుల్ బాలరాజు నేతృత్వంలో కానిస్టేబుల్స్ చిరంజీవి, చరణ్, ప్రేమ్ సింగ్‌లతో కూడిన బృందం ఆమె వద్దకు చేరుకుంది. పోలీసులు ఆమెతో సున్నితంగా మాట్లాడి, ఆమె వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఆమె కుటుంబ సభ్యులను గుర్తించి, చిట్యాలలోని వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆరేపల్లికి చేరుకుని, పోలీసుల సహాయంతో ఆమెను సురక్షితంగా తీసుకెళ్లారు. ఈ సంఘటనలో పోలీస్ సిబ్బంది చూపిన వేగవంతమైన స్పందన మరియు మానవతా దృక్పథం స్థానికుల ప్రశంసలు అందుకుంది. ఎస్సై పుష్పరాజు, బృందం కృషిని అభినందించారు. ఈ సంఘటన సమాజంలో పోలీసుల పాత్ర ఎంత కీలకమో మరోసారి రుజువు చేసింది.

# స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

**జిడబ్ల్యూఏసి, మండల ప్రెసిడెంట్ బండా సురేందర్**



**రామారెడ్డి, మే 31 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని గోకుల్ తాండా కు చెందిన భాస్కర్ నాయక్ వయస్సు (19) గత 9 నెలల క్రితం దుబాయ్ లోని బర్కిలీ కంపెనీలో రావడం జరిగింది. నిత్యా డ్యూటీ రీత్యా చేస్తుండగా అనకోకుండా కడుపు నొప్పి ,బాడీ పెయిన్ రావడంతో అల్ అయిన్ లోనీ హాస్పిటల్ కి వెళ్లడం జరిగింది. తర్వత రోజు ఈనెల 25 న అనుకోకుండా హఠాత్ మరణం చెందాడు ఇంత చిన్న వయసులో కుటుంబ పరిస్థితుల్ని బట్టి ఏదో సాధించాలని దుబాయ్ వచ్చిన తర్వాత ఇలా జరగడం చాలా బాధాకరం మరియు కంపెనీ కూడా చాల మంచి రెస్పాన్స్ ఇచ్చింది.ఈ విషయం జి డబ్ల్యూ ఏసి, యూఏఈ అధ్యక్షులు గడ్చంద నరేందర్ కి కుటుంబ సభ్యులు రాంచందర్ నాయక్ ,దశరథ్ నాయక్, జి డబ్ల్యూ ఏసి నా సంఘ నాయకులు దుబాయ్ సిటీ ఉపాధ్యక్షులు కెవైసిఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు పెద్ది రవి కుమార్ కురుమ , రాము,దుబాయ్ సిటీ ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ అజాద్ , నరేష్ ,పవన్ సాయిలు తెలిపారు. కంపెనీ పూర్తి సహకారంతో బాడీనీ శనివారం ఇండియాకు పంపించడం జరిగింది.అలాగే హైదరాబాద్ ఎయిర్పోర్ట్ ఎన్నారై ఆఫీసర్ చిట్టీ బాబు సహకారంతో హైదరాబాద్ నుండి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. కంపెనీ యాజమాన్యం దినేజ్ సర్ తో అన్ని విషయాలూ మాట్లాడడం జరిగింది. దుబాయ్ లో ఇన్సూరెన్స్ కూడా క్లెయిమ్స్ చేయించాలి అనీ కోరడం జరిగింది. వాళ్ళు అన్నింటికి ఒప్పుకున్నారు. కంపెనీ నుండి మంచి రెస్పాన్స్ ఉంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి 500 కోట్లతో ఎన్నారై ప్రత్యేక బడ్జెట్ పెట్టీన సందర్భంగా ఈ యొక్క పేద కుటుంబానికి కూడా 5 లక్షల రూ ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని జీడబ్ల్యూ ఏసి,రామారెడ్డి మండల ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి తెలిపారు.





# బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు**

**ఎల్లారెడ్డి మే -31 (ప్రజా జ్యోతి)** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవల ఫంక్షన్ హాల్ లో హిందూవులు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని, శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. గోమాతను తరలించకుండా జిల్లా సరిహద్దు నాగిరెడ్డి పేట మండలం పోచారం వద్ద పోలీస్ బందోబస్తు గట్టిగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 31** విద్యార్థులకు చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్యం అందిస్తే పెద్దవాళ్లయ్యాక దుష్ప్రభావాలు కనిపించవని డిప్యూటీ డిఎంహెచ్ ఓ, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారిని విద్య సూచించారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమం(ఆర్ బి ఎస్ కే) మొబైల్ హెల్త్ టీం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో మొబైల్ టీం సభ్యులు విద్యార్థులకు ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. చిన్నారుల్లో లోపాలను గుర్తించి అవసరమైన వారికి చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విక్రమ్, అర్జున్, సిహెచ్ఓ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.






## పదవీ విరమణ సన్మానం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 31.**శనివారం కామారెడ్డి జిల్లాలో పని చేస్తున్న నలుగురు అధికారులు పదవీ విరమణ పొందిన సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సన్మాన సభ జరిగింది. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎన్.భీమ్ కుమార్ ,ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.ప్రభాకర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జయంత్ రెడ్డి ,దోమకొండ మండల తహసీల్దార్ సంజయ్ రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ – రెవెన్యూ విక్టర్, బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్ మయి, ,కామారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి వీణ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారామ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కింద స్థాయి నుండి ఉద్యోగ జీవితం ప్రారంభించి నేడు జిల్లా అధికారులు గా పదోన్నతి పొంది 30 సం. లకు పైగా సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో తులతూగాలని కాంక్షించారు... సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ విరమణ పొందిన ఉద్యోగులు సమయం వృధా చేయకుండా మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు..తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు.

## పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి !

**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ మే 31** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డి.ఎస్.పి విటల్ రెడ్డి సూచించారు. బక్రీద్ పండగ సందర్భంగా శనివారం రాజకీయ పార్టీ నాయకులతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు కాలేక్, వాహబ్, ఎజాజ్, అలీ బిన్ అబ్దుల్లా, కృష్ణారెడ్డి, నార్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## దోమకొండ తహసిల్దార్‌గా సుధాకర్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 31.** దోమకొండ తహసిల్దార్ గా జి సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసిల్దార్ సంజీవ్ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా మాస్లు మండలంలో తాసిల్దార్ గా పనిచేసిన ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి దోమకొండకు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## బక్రీద్ పండగ సంతోషంగా జరుపుకోవాలి డి.ఎస్.పి విఠల్ రెడ్డి

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే 31.** బక్రీద్ పండుగను ముస్లిం సోదర భావంతో ప్రశాంతంగా ఎలాంటి అల్లర్ లకు తావు లేకుండా జరుపుకోవాలని బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి, అన్నారు. హిందూవులు, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని, శాంతియుతంగా సోదర భావంతో ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ అశోక్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖలీక్, అలీ బిన్ అబ్దుల్లా, ఇజాస్, కాంగ్రెస్ సీనియర్ లీడర్ అసత్, నార్ల సురేష్ ,మాసాని శేఖర్ రెడ్డి మన్నాన్ , అఫ్రోజ్ , వహాబ్ , గౌస్,తదితరులు పాల్గొన్నారు.



# అహిల్యాభాయి మహిళా సాధికారతకు దర్పణం

**బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజు లు..**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 31.** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పుణ్యశ్లోక, రాజమాత, మహారాణి ఆహిల్యాబాయి హెూల్కర్ 300 వ జన్మ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా కార్యశాల నిర్వహించారు. అనంతరం అహల్యాబాయి హెూల్కర్ జీవిత చరిత్ర పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ. అహిల్యాదేవి శకం మహిళాసాధికారకతకు నిలువెత్తు దర్పణంగా నిలిచిందని, వరకట్నం, సతీసహగమనం వంటి దురాచారాలను నిషేధించిందనీ అన్నారు. మహిళలకు విద్య, వితంతు మహిళలకు భర్త ఆస్తి పై హక్కు, పునర్వివాహం చేసుకునే అవకాశం, బాల్య వివాహాల పట్ల ఆంక్షలు, సంతానం లేని వితంతువుల ఆస్తుల జప్తు విధానం రద్దు, మహిళా సైనిక దళాల నిర్మాణం ఇలా సాహసోపేత నిర్ణయాలు ఎన్నో తీసుకుందనీ అన్నారు.



ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. అహిల్యాబాయి పరిపాలనా వ్యవస్థలో అవినీతికి తావు ఉండేది కాదనీ, న్యాయపాలనకు ప్రతీకగా అందరి పట్ల సమభావంతో రాణి అహిల్య వ్యవహరించేదనీ, ప్రజలకు ఉపాధి కల్పించేందుకు వస్త్ర పరిశ్రమను నెలకొల్పిందనీ అన్నారు. బిల్లులు, గోండులను వ్యవసాయం వైపు మళ్లించిధనిఅన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, శంకరాచార్యులలో ఉన్న విశాల దృష్టి, ఆర్యచాణక్యుని పాలనా, దౌత్యనీతులు, సమర్థ రామదాసు, సంత్ జ్ఞానేశ్వర్ దివ్యత్వాల మేలుకలయికే రాణి అహిల్యాబాయి అని అన్నారు. ప్రజా సమస్యల పట్ల సానుభూతి, అవగాహన ఉన్న ఒక కరుణాత్మకమైన నాయకత్వం ఎంత సాధించగలదో అనడానికి అహిల్య ఒక ఉదాహరణ కనుకనే ఆమెను లోకమాత, సాధ్వి, పుణ్యశ్లోక, మాతృశ్రీ వంటి బిరుదులతో ప్రజలు ఆప్యాయంగా, గౌరవంగా పిలిచారనీ అన్నారు.

అనంతరం కామారెడ్డి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి గుడిలో హారతి అహిల్యాబాయి జయంతి సందర్భంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్లు లక్ష్మారెడ్డి, లింగారావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు వీపుల్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, నాయకులు హారిక, బాలమణి, సురేష్, రాజగోపాల్, రంజిత్, సంతోష్, నరేష్, రవీందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన సంపత్ గౌడ్ దంపతులు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 31. తెలంగాణ జాగృతి వ్యవస్థపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సి కవిత ని హైదరాబాద్ లోని తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర జాగృతి యూవజన విభాగం కన్వినర్ గా ఎదురు గట్ల సంపత్ గౌడ్ ని నియమించినందుకు శనివారం ఎమ్మెల్సీ కవిత కి బొకే ఇచ్చి ధన్యవాదలు తెలిపిన సంపత్ గౌడ్ దంపతులు తెలిపారు.